
ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 17, జూన్ 2023

## రేపు అంబర్‌పేటలో "మంచినీళ్ల" పండుగ



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు 18న (ఆదివారం) అంబర్ పేటలో మంచినీళ్ల పండుగ నిర్వహిస్తున్నారు. రేపు ఉదయం 10 గంటలకు అలీ కేఫ్ చౌరస్తాలోని ఎస్ ఆర్ జీ ఫంక్షన్ హాల్లో నిర్వహించే వేడుకలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. ఇయ్యాల్టి న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు. ఒకప్పుడు తెలంగాణలో తాగునీటికి అనేక సమస్యలు ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.

తాగునీటి సమస్యలను అధిగమించి శుద్ధమైన తాగునీరు ఏ విధంగా అందిస్తున్నాము, నీటిని ఎలా శుద్ధి చేస్తున్నామనే అంశాలపై ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

దీంతో పాటు నీటి ప్రాధాన్యత, వాటిని ఏ విధంగా కాపాడుకోవాలనే దానిపై నారాయణ గూడ జలమండలి అధికారులు అవగాహన కల్పిస్తారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు ఎత్తివేయండి..

2



రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు : మంత్రి కేటీఆర్

2



ఎండలకు బడుల్లో పడిపోయిన హాజరు శాతం.. సెలవులు ఇస్తున్నారా..?

2



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

### పెండింగ్ పనుల

## వేగం పెంచాలి

**అంబర్ పేట డివిజన్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కాలేరు రివ్యూ..**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** అంబర్ పేట డివిజన్ వ్యాప్తంగా చేపడుతున్న పలు అభివృద్ధి పనుల వేగం పెంచడంతో పాటు పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. ఇయ్యాల (శనివారం) గోల్నాక క్యాంపు ఆఫీసులలో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలసి పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబర్ పేట డివిజన్ లోని దుర్గానగర్, ప్రేమ్ నగర్, పటేల్ నగర్, నరేంద్ర నగర్, బిలాల్ మజీద్ లైన్ , చెన్నారెడ్డి నగర్ సీ బ్లాక్, బాపునగర్, న్యూ పటేల్ నగర్ తదితర ప్రాంతాల్లో తాను ఇటీవల పర్యటించిన సందర్భంగా స్థానికులు లేవనెత్తిన సమస్యలు ఎంత వరకు పరిష్కరించారని ఆరా తీశారు. వెంటనే సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు.

అలాగే పలు అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన మంచినీటి పైప్ లైన్లు, డ్రైనేజీ లైన్లు, కొత్త సీసీ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని వర్షా కాలం నేపథ్యంలో పనులు ప్రారంభించిన వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జీహెచ్ ఎంసీకి చెందిన పలు విభాగాల అధికారులు యాదగిరిరెడ్డి, రమేశ్, దుర్గ, నరసింహ పాల్గొన్నారు.



గోల్నాక దుర్గానగర్ లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



బాగ్ అంబర్ పేట పోచమ్మ బస్తీలో కొత్త మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బి.పద్మా వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

### అంబర్ పేటలో ఇయ్యాల ఒక్కరోజే

## రూ.38 లక్షల అభివృద్ధి పనులు

- దుర్గానగర్‌లో రూ.29 లక్షలతో సీసీ రోడ్డు...
  పోచమ్మబస్తీ లో రూ.9 లక్షలతో మంచినీటి పైప్ లైన్లు
- పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** అంబర్ పేట నియోజకవర్గంలోని అంబర్ పేట, గోల్నాక, బాగ్అంబర్ పేట, నల్లకుంట, కాచిగూడ తదితర డివిజన్లలో ఈ జూన్ ఏదో ఓ చోట దాదాపు ప్రతి రోజూ రూ.లక్షలాది వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయి. తాజాగా ఇయ్యాల గోల్నాక డివిజన్ దుర్గా నగర్ లో రూ.29 లక్షల అంచనా వ్యయంతో కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించంగా... మరో వైపు బాగ్ అంబర్ పేట డివిజన్ పోచమ్మ బస్తీలో రూ. 9 లక్షల అంచనా వ్యయంతో కొత్త మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బి.పద్మా వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇక నుంచి జోరుగా అభివృద్ధి పనులు జరుగనున్నాయ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి బస్తీలు, కాలనీల్లో రోడ్లను ఏర్పాడు చేస్తున్నామని తెలిపారు.




దుర్గానగర్ లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు కాలేరు వెంకటేశ్

### హ్యాట్రిక్ కొట్టడానికి

# కేసీఆర్ సీక్రెట్ సర్వే..

### 80 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ తొలి జాబితా రెడీ.. ప్రకటన ఎప్పుడంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైపోయింది.. హ్యాట్రిక్ కొట్టాలని గులాబీ బాస్ కేసీఆర్ .. ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి రానివ్వకూడదని కాంగ్రెస్ , బీజేపీ వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ చాణక్యుడిగా పేరుగాంచిన కేసీఆర్ ప్రతిపక్షాల ఊహకందని రీతిలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అయితే ఇప్పటికే నియోజకవర్గాల వారీగా రహస్య సర్వేలు నిర్వహించిన గులాబీ బాస్.. అన్నిపార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు.

తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈసారి ఎలాగైనా సరే 100 స్థానాల్లో గెలిచి.. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావలన్నది కేసీఆర్ ఆలోచన. ఇందుకు ఎన్నికలకు ఏడాది ముందు నుంచే అన్నీ వ్యూహాత్మకంగా చేసుకుంటూ వస్తున్నారట. మొదట అన్ని అసెంబ్లీ స్థానాల్లో మూడో కంటికి తెలియకుండా రహస్య సర్వేలు చేయించారట. ఇందులోని డేటా ఆధారంగా కేటాయించాలనుకున్న వారికి కేసీఆర్ పాస్‌మార్క్ స్కేలు పెట్టుకున్నారట. అసెంబ్లీ టికెట్ రావాలంటే 35 శాతంతో పాసైతే సరిపోదు.. కచ్చితంగా 40 నుంచి 45 శాతం వరకు పాజిటివ్ రేటింగ్ ఉంటేనే ఈసారి బీఫారం ఇవ్వాలని గులాబీ బాస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇలా ఎవరికైతే పాస్ పర్సెంటేజ్ ఉంటుందో వారందరి పేర్లతో తొలి జాబితాను రిలీజ్ చేయడానికి సీఎం సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ 35 శాతం కూడా లేకపోతే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో టికెట్ ఇవ్వకూడదని సార్ ఫిక్సయ్యారట. ఎందుకంటే ఈ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా బాస్ భావిస్తున్నారు.. ఏ ఒక్క స్థానాన్ని చేజేతులారా పోగొట్టుకోకూడదన్నదే టార్గెట్!. ఎలాంటి పైరవీలకు చోటు లేకుండా బంధుత్వం, సన్నిహిత సంబంధాలు ఇలాంటివి అస్సలే చూడకుండా కేసీఆర్ సీక్రెట్ సర్వేలు చేయించారని జాతీయ మీడియాలో సైతం కథనాలు వస్తున్నాయి.

**ప్రకటన ఎప్పుడు.. సరిగ్గా ఆ టైమ్‌లోనే ఎందుకు..?**

అన్నీ అనుకున్నట్లు జరిగితే జులై 15 తర్వాత ఏ క్షణంలో అయినా బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను స్వయంగా కేసీఆర్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. తొలిజాబితాలో మొత్తం 80 మంది అభ్యర్థులను ప్రకటించబోతున్నారని తెలుస్తోంది. తొలి జాబితాలో ఉండే ఆ 80 మంది ఎవరన్న దానిపై ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో, ఆశావహుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

**రెండో జాబితా ఎప్పుడొస్తుందో..?**

మొదటి జాబితా తర్వాత కొంత గ్యాప్ తీసుకున్నాకే రెండో జాబితా ఉండొచ్చని తెలుస్తోంది. జులై నెలాఖరున మిగిలిన 39 మంది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది. ఎందుకంటే ఈ 39 స్థానాల్లో అభ్యర్థులను చాలా ఆచితూచి ప్రకటన చేయాల్సి ఉందట. అంతేకాకుండా 10 నుంచి 15 స్థానాల్లో అభ్యర్థులను మార్చే ఛాన్స్ ఉందని.. పైగా వామపక్షాలతో పాటు ఎంఐఎంతో పొత్తులు ఉంటే వారికి కూడా కొన్ని సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. అందుకే ఈ 39 స్థానాలపై మాత్రం కేసీఆర్ ఇప్పటికిప్పుడే నిర్ణయం తీసుకునే అవకాశం లేదట. అవసరమైతే మరోసారి సర్వే చేయించాలని కూడా కేసీఆర్ భావిస్తున్నారట.

### తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్నంటే...

## చిట్టా విప్పిన జి.కిషన్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచీ కేంద్రం తెలంగాణకు రూ. 8,379 కోట్లు ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై బాగ్‌లింగంపల్లిలో కిషన్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, గరికపాటి మోహన రావు, వివేక్, మర్రి శశిధర్ రెడ్డి, పొంగులేటి ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యేక ఆకర్షణగా సినీ రచయిత,రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ నిలిచారు.

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కిషన్‌రెడ్డి ఏమన్నారంటే..**

"2020 నుంచి 2022 కరోనా కాలంలో కూడా ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే భరించింది. జీఎస్టీ (GST) పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తిగత ఋణాలు కేంద్రం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. పార్లమెంట్ నియోజకవర్గాల అభివృద్ధి నిధులు (ఎంపీ లాడ్స్) కింద రూ.983 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చింది. రాష్ట్రాల పన్నుల వాటా పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది." అని కిషన్‌రెడ్డి తెలిపారు.

**బస్తీ దవాఖానాల కోసం..**

"బస్తీ దవాఖానాల కోసం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.902 కోట్లు. 2014 నుంచి పన్నుల వాటా రూపంలో తెలంగాణకు అందిన మొత్తం రూ.1.60 లక్షల కోట్లు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్రం.. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.6,438 కోట్లు. కరోనా టైంలో అత్యవసర ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజీ కింద తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.685 కోట్లు. తెలంగాణలో 7.8 కోట్ల కరోనా డోస్‌లు ఉచితంగా కేంద్రం ఇచ్చింది. ఇందుకోసం తెలంగాణకు కేంద్రం ఖర్చు చేసిన నిధులు రూ.1800 కోట్లు." అని కిషన్‌రెడ్డి వివరించి చెప్పారు.

## రేపు అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం సమావేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17 :** రేపు ఆదివారం 18న ఉదయం 9 గంటలకు న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్ లో అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు లవంగు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.



లవంగు ఆంజనేయులు

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




### బీసీలకు రూ. లక్ష సాయం
## నిరంతర ప్రక్రియ : మంత్రి గంగుల



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** రాష్ట్రంలో చేతివృత్తుల వారి జీవన ప్రమాణాలు పెంచడానికి బీసీలకు రూ.లక్ష సహాయం పథకం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.

ఇయ్యాల శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రులు హరీష్ రావ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. మంత్రి గంగుల మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ నిరంతరం తపిస్తారని తెలిపారు. కులవృత్తుల్లోని చేతివృత్తులకు చేయూతనిచ్చి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రత్యేకంగా లక్ష రూపాయల సాయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు.

శనివారం వరకు 2,70,000 దరఖాస్తులు ఆన్‌లైన్లో నమోదయ్యాయని వివరించారు. మొదటగా అర్హతకలిగిన లబ్ధిదారుల్లోని అత్యంత పేదవారికి అందజేస్తామని వెల్లడించారు.



## కంటి వెలుగు @100 రోజులు..
### సచివాలయంలో కేక్ కట్ చేసిన మంత్రులు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:**

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం నేటికి వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సచివాలయంలో మంత్రులు సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి వైద్యారోగ్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, టీఎస్ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అలోచనతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఈరోజు 100 రోజులు పూర్తి చేసుకొని, లక్ష్యానికి మించి కంటి పరీక్షలు చేయడం జరిగిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.










### ఎండలకు బడుల్లో పడిపోయిన
## హాజరు శాతం.. సెలవులు ఇస్తున్నారా..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** జూన్ చివరివారంలో పడుతున్నా సమ్మర్ గండం వీడిపోవడం లేదు. మిగతా వాళ్లసంగతేమో గాని స్కూళ్లకెళ్లే పిల్లల మీద వేసవి ప్రభావం తీవ్రంగా ఉంటోంది. బడికెళ్లడమా వద్దా అనే సంశయంతోనే రోజులు గడిచిపోతున్నాయి. పేరెంట్స్ పిల్లల ఆరోగ్యమా, చదువులా అనే డైలమాతోనే తల్లడిల్లిపోతున్నారు. మండేసూర్యుడు నడినెత్తిన నాట్యమాడేస్తున్నాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోరమైన పరిస్థితి. ముఖ్యంగా గ్రీష్మతాపంతో తల్లడిల్లిపోతోంది తెలంగాణా. రామగుండంలో నిన్న 44 డిగ్రీల టెంపరేచర్ నమోదైందంటే తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎండలకు భయపడి పిల్లల రాక తగ్గిపోవడంతో స్కూళ్లలో హాజరు శాతం దారుణంగా పడిపోతోంది. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలో రెండుపూట్లా బడి నడుస్తోంది. కానీ%ా% 60 శాతానికి మించి విద్యార్థుల్లేరు. కేవలం టీచర్లు మాత్రమే కనిపిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలోనూ అదే పరిస్థితి. ఒంటిపూట బడి పెట్టినా స్టూడెంట్స్‌కి తిప్పలు తప్పడం లేదు. జూన్‌లో ఎండలు తగ్గి వాతావరణం చల్లబడి%ా% ఉత్సాహంగా స్కూళ్లకెళ్లాల్సిన పిల్లల్లో నిరుత్సాహాన్ని నింపుతోంది గ్రీష్మతాపం. అటు.. ప్రైమరీ స్కూల్స్‌కి పిల్లల్ని పంపడం దాదాపుగా ఆపేశారు పేరెంట్స్.



## రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు : మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్ , జూన్ 17:**

రాష్ట్రంలో ఉన్న అర్హులైన జర్నలిస్టులు ఎవరూ ఇళ్ళ స్థలాల కోసం ఆందోళన చెందొద్దని, అర్హులైన అందరికీ ఇండ్ల స్థలాలు వస్తాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. హైదరాబాద్ జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాలపై కూడా నిన్ననే అల్లం నారాయణతో మాట్లాడానని, జేఎన్‌జే సొసైటీతో సహా ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్లు అందించే విషయమై త్వరలోనే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇయ్యాల వరంగల్ జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్‌ను టీయూడబ్ల్యూజే 143 నేతలు ఇండ్ల స్థలాలు, జర్నలిస్ట్ సమస్యలపై కలిశారు.

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ భూములు ఎక్కడ కేటాయించారో వాటి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబరు వెంటనే ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలో రెండు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలు ఉండగా, అధికారులు గతంలోనే వాటికి భూములను కేటాయించారు. స్పందించిన మంత్రి రెండు హౌసింగ్ సొసైటీల్లోని సభ్యులు పోగా, మిగిలిన సభ్యుల జాబితాను రూపొందించాలని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు కేటీఆర్ సూచించారు. జాబితా ఫైనల్ అయితే వారికి కూడా ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించాలని మంత్రి కేటీఆర్ అక్కడే ఉన్న కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## జూలై 11న జీఎస్టీ సమావేశం..
### వీటిపై ట్యాక్స్ విధించే అవకాశం..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:**

గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్ గేమింగ్‌పై ట్యాక్స్ విధించే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో ఇదే ప్రధాన ఎజెండాగా చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ జూలై 11వ తేదీన ఢిల్లీలో జీఎస్టీ 50వ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో హార్స్ రేస్‌లపై ట్యాక్స్‌కు ఆమోద ముద్ర వేయనుంది. ఇక మరో వైపు నకిలీ రిజిస్ట్రేషన్, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌పై కూడా




సమావేశంలో చర్చించనున్నారు.

#### ఆన్‌లైన్ గేమింగ్‌పై కీలక నిర్ణయం..

ఈ నేపథ్యంలో ఈ విషయంపై ఇక కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్ డ్యూటీ బోర్డు ఛైర్మన్ వివేక్ జోహ్రీసమాచారం అందించారు. ట్యాక్స్ ఎగవేతను అరికట్టేందుకు చర్యలు చేపట్టనున్నామని, లా కమిటీ, జీఎస్టీ కౌన్సిల్ ద్వారా అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ గేమింగ్‌లపై ట్యాబ్లు విధించే అంశాన్ని గత ఏడాది డిసెంబర్‌లో మంత్రుల బృందం తన నివేదికను కౌన్సిల్‌కు సమర్పించినప్పటికీ సమావేశంలో చర్చకు రాలేదు.

అయితే ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోలు, గుర్రపు పందేలపై మంత్రుల బృందం సమర్పించిన నివేదికలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో గేమింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర విషయాలపై చర్చించే అవకాశం ఉంది.

### ప్రపంచంలోనే పెద్ద కన్ఫ్యూజన్ పర్సన్..
## అది నారాహి యాత్ర : కె.ఏ.పాల్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు తీవ్ర విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ లాంటి కన్ఫ్యూజన్ వ్యక్తిని తన జీవితంలో ఇంత వరకు చూడలేదన్నారు. పవన్ ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. లోకేష్ ను సీఎం చేయడానికే పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని..అది వారాహియాత్ర కాదు.. నారాహి యాత్ర అంటూ మండిపడ్డారు. పవన్ ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెల్వదన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజలను మోసం చేస్తూ ఏడాదికి 10 పార్టీలు మారారని



విమర్శించారు కేఏపాల్. పవన్ కళ్యాణ్ కు మతిస్థిమితమని.. ఆయనకు స్థిరత్వం లేదన్నారు. దమ్ముంటే పవన్ కళ్యాణ్ ఏపీలో ఒంటరిగా175 స్థానాల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే తాను కూడా జనసేన తరపున ప్రచారం చేస్తానని చెప్పారు కేఏపాల్. ఏపీ నాశనం కావడానికి ప్రధాని నరేంద్రమోడీ, చంద్రబాబు నాయుడే కారణమన్నారు కేఏపాల్. మోడీ స్పెషల్ స్టేటస్ ఇస్తానని ఇవ్వలేదని.. సీమాంధ్రను సింగపూర్ చేస్తానన్నా చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. జగన్ గెలిస్తే 5 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న ఏపీ 10 లక్షల కోట్లకు చేరుతుందని తాను ఆనాడే చెప్పానన్నారు కేఏపాల్.

## పొంగులేటితో రాహుల్ జూమ్ మీట్..
### వాడీవేడిగా కాంగ్రెస్ పీఏసీ.. జగ్గారెడ్డి గుస్సా..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:**

గాంధీభవన్‌లో కాంగ్రెస్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం వాడీవేడిగా జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేణుకాచౌదరి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర్‌రెడ్డి చేరికపై చర్చ జరిగింది. వారి షరతులతోపాటు.. చేరికలు తదితర విషయాలపై నేతలంతా చర్చించారు. అయితే గాంధీభవన్‌కు వచ్చిన జగ్గారెడ్డి సమావేశానికి రాకుండా తొలుత తన ఛాంబర్‌లో కూర్చుండిపోయారు. ఫోటోల కోసం తాను రానని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌గౌడ్‌కు ఆయన స్పష్టంచేశారు. చివరకు జగ్గారెడ్డిని బుజ్జగించిన మహేశ్ గౌడ్.. సమావేశానికి వెంట తీసుకెళ్లారు.

#### రాహుల్‌తో జూమ్ మీటింగ్..

ఇదిలాఉంటే.. పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ లో చేరికలపై సందిగ్ధత కొనసాగుతూనే





ఉంది. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి పొంగులేటితో భేటీ అయినట్లు సమాచారం. ఈ సందర్భంగా పొంగులేటి, రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీతో జూమ్ కాల్ లో మాట్లాడినట్లు పేర్కొంటున్నారు. వీరింతా తాజా రాజకీయ పరిస్థితులు, చేరిక, తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి వ్యూహకర్తగా కర్ణాటక కాంగ్రెస్ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఉన్నట్లు సమాచారం.

జైలుకు పంపిస్తాం..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీ లీకువీరులను జైలుకు పంపిస్తామన్నారు టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి. ప్రశ్నాపత్రాల లీకేజీలో మంత్రి కేటీఆర్ పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. వెంటనే కేటీఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు రేవంత్.

### ప్రొఫెసర్ హరగోపాల్‌పై
## దేశద్రోహం కేసు ఎత్తివేయండి..

- డీజీపీకి సీఎం కేసీఆర్ ఆదేశం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:**



పౌరహక్కుల నేత, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్ , ఇతరులపై నమోదైన దేశ ద్రోహం కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వారిపై ఉపా కేసులు ఎత్తివేయాలని డీజీపీ అంజనీ కుమార్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీచేశారు. ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులపై 2022, ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదయింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), ఆయుధాల చట్టం, భారత శిక్షాస్మృతిలోని 10 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్, ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లున్నాయి.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్
శనివారం 17, జూన్ 2023



## పాలుతాగే పాపను 5 లక్షలకు
# బేరం పెట్టారు.. కానీ..?



ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల, జూన్ 17: ఆడపిల్ల అమ్మకు భారమా? నవమాసాలు మోసింది అమ్ముకునేందుకేనా? ఏదో భయం ఆడపిల్లను పెంచాలంటే భయంబడికి పంపాలన్నా భయమేచివరకు పెళ్ళి చేయాలన్నా మోయలేనంత భారం బహుశా అందుకేనేమో కన్నవెంటనే వదిలించుకునే ప్రయత్నం చేసింది బెల్లంపల్లికి చెందిన ఓ కుటుంబం. ఈ దారుణ ఘటన ఆడపిల్లల పట్ల వేళ్లూనుకొన్న వివక్షకు అద్దం పడుతోంది. మంచిర్యాలలో నవజాతి శిశువు అమ్మకం కలకలం రేపింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాలుగారే పసిపాపాయిని 5 లక్షలకు బేరం పెట్టడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈ నెల 13న మంచిర్యాల ఎంసిహెచ్ లో ఆడ శిశువుకు జన్మనిచ్చింది బెల్లంపల్లిలోని గంగరాంనగర్‌కు చెందిన రోజా. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే శిశువును అమ్మకానికి పెట్టినట్టు చెప్పింది తల్లి. తల్లికి రూ.4 లక్షలు, బ్రోకర్ కు లక్ష ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. మంచిర్యాల ఎంసీహెచ్‌లో జరుగుతోన్న దారుణాన్ని అడ్డుకున్నారు ఐసిడిఎస్ అధికారులు. శిశువును రక్షించి.. ఆదిలాబాద్ బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు అధికారులు.

ఆడపిల్ల ఎప్పటికీ భారం కాదు. అందరూ ఆడపిల్లల్ని వద్దనుకుంటే ఈ సృష్టి అనేదే అంతం అవుతుంది. బరువు, బాధ్యతలు పంచుకోవడంలో.. మమత పంచడంలో ఆడపిల్లలు ఎప్పుడూ ముందుంటారని గుర్తుపెట్టుకోండి.

## మణిపూర్‌లో చల్లారని హింస.. బీజేపీ నేతల ఇళ్లను తగలబెడుతున్న అల్లరి మూకలు

ఇయ్యాల్టి న్యూస్, మణిపూర్, జూన్ 17: ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో పరిస్థితులు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా రెండు తెగల మధ్య చెలరేగిన ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ హింసకు ఇప్పుడప్పుడే తెరపడేలా కనిపించడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకీ మరింత క్షీణిస్తున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి రాష్ట్రంలో మరోసారి హింస చెలరేగింది. క్వక్తా ), కాంగ్పై ప్రాంతాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. తాజా ఘర్షణలతో శనివారం తెల్లవారుజామున వరకు కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు భారీ సంఖ్యలో గుంపుగా తరలివచ్చి విధ్వంసానికి యత్నించడం వంటి పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ఆర్మీ, పోలీసు అధికారులు తెలిపారు.మరోవైపు సుమారు 300 నుంచి 400 మంది గుంపుగా వచ్చి ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని ఇరింగ్బామ్ పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆయుధాలను లూటీ చేసేందుకు విఫలయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ, అస్సాం రైఫిల్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, రాష్ట్ర పోలీసు యంత్రాంగం సంయుక్తంగా ఈ దాడుల్ని భగ్నం చేసినట్లు వెల్లడించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో అర్ధరాత్రి వరకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు తెలిపారు.మరోవైపు ఆందోళన



కారులు స్థానికంగా ఉన్న బీజేపీ నేతల ఇళ్లపై దాడులకు పాల్పడుతున్నారు.

రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు సహా, స్థానిక ఎమ్మెల్యేలు, పలువురు బీజేపీ నేతల ఇళ్లపై పెట్రో బాంబులతో దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు.

## ఛీ.. ఛీ.. యూనివర్సిటీల
# ఇజ్జత్ తీస్తుండ్రు..

### లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వీసీ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17: సమాజంలో మార్పును తీసుకువచ్చే విధంగా.. బోధనలను, పరిశోధనలు అందించాల్సిన విశ్వవిద్యాలయాలు సైతం దారితప్పుతున్నాయి. యూనివర్సిటీల్లో చిన్న చిన్న సంఘటనలు జరగడం కామనే.. కానీ.. తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ అవినీతి విషయం రాష్ట్రంలో కలకలం రేపింది. ఉపకులపతిగా పనిచేస్తున్న వ్యక్తే.. అడ్డదారులు తొక్కి లంచం తీసుకోవడం, రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడటం ఇప్పుడు సంచలనంగా మారింది. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా.. యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) వలకు చిక్కారు. ఈ విషయం ప్రస్తుతం



రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇయ్యాల హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రవీందర్ గుప్తా లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

అయితే, గతవారం రవీందర్ పై ఆరోపణలు రావడంతో ఏసీబీ టీమ్ నేరుగా యూనివర్శిటీకి వెళ్ళి తనిఖీలు చేపట్టింది. ఆయన ఛాంబర్‌లో పలు గంటలపాటు సోదాలు నిర్వహించింది. అయితే, ఆ తనిఖీల్లో ఎలాంటి వివరాలు సేకరించారన్నది మాత్రం బయటకు వెల్లడించలేదు. ఈ క్రమంలోనే.. నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మండల కేంద్రంలో పరీక్ష సెంటర్ అనుమతి ఇవ్వడానికి రూ.50,000 లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఇంట్లో తనిఖీలు నిర్వహించి పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీసీ రవీందర్ గుప్తాను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఏసీబీ నుంచి స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉంది.

## 2 కి.మీ. ఎత్తులో గంటకు 800 కి.మీ. వేగంతో... విహరించడం ఓ గొప్ప అనుభూతి

**- రాష్ట్రపతి ముర్ము**

**ఏప్రిల్‌లో సుఖోయ్ యుద్ధ విమానంలో విహరించిన విషయాన్ని గుర్తు చేసుకున్న రాష్ట్రపతి**

**దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో సీజీపీ పరేడ్‌కు హాజరైన ముర్ము**

**క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్రపతి**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:



హైదరాబాద్ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరంలోని దుండిగల్‌లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (సీజీపీ)కు పాల్గొన్నారు. త్రివిధ దళాల అధినేత్రి హోదాలో ఈ పరేడ్ కు రివ్యూయింగ్ ఆఫీసర్‌గా రాష్ట్రపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గ్రాడ్యుయేట్స్‌ను ఉద్దేశించి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. ఈ పరేడ్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ధైర్యవంతులు అయిన క్యాడెట్లను కన్న తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లు దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి సేవలు గుర్తుంచుకోవాలని తెలిపారు.

భారతీయ వైమానిక దళం అన్ని శాఖల్లోనూ మహిళా అధికారులను రిక్రూట్ చేయడం సంతోషకరమన్నారు. మహిళా ఫైటర్ పైలట్ల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరగనున్నట్లు ఆమె వెల్లడించారు.

ఏప్రిల్‌లో తాను సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ జెట్‌లో విహరించిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆ జెట్‌లో విహరించి బ్రహ్మపుత్రి, తేజ్‌పూర్ లోయలు, హిమాలయాల అద్భుతాలను వీక్షించానని చెప్పారు.

సముద్ర మట్టానికి రెండు కిలోమీటర్ల ఎత్తులో గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ఆకాశంలో విహరించడం తనకు గొప్ప అనుభూతిని మిగిల్చినట్లు ముర్ము తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరడంపై క్లారిటీ: నితిన్ గడ్కరీ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 17: భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సమర్థత పట్ల తనకు చెక్కుచెదరని నమ్మకం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. కాంగ్రెస్‌లో చేరడం కన్నా బావిలో దూకడం మేలు అని అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను ఆయన వివరించారు. భారత దేశాన్ని అత్యంత శక్తిమంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో మోదీ దార్శనికతను ప్రశంసించారు.నితిన్ గడ్కరీ మహారాష్ట్రలోని భండారాలో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ, బీజేపీలో తాను చేరినప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. సీనియర్ నేత శ్రీకాంత్ జిచ్‌కర్ ఓసారి తనతో



మాట్లాడారని, "మీరు చాలా బాగా పని చేసే కార్యకర్త, నాయకుడు, మీరు కాంగ్రెస్‌లో చేరితే, మీ భవిష్యత్తు చాలా బాగుంటుంది" అని చెప్పారన్నారు. అయితే తాను ఆయనకు సమాధానం చెప్తూ, "నేను కాంగ్రెస్‌లో చేరడం కన్నా బావిలో దూకుతాను. నాకు బీజేపీ మీద, దాని సిద్ధాంతాలపైన నమ్మకం ఉంది, ఆ పార్టీలోనే కొనసాగుతాను" అని చెప్పానని తెలిపారు.

## ఏపీలో దారుణం..

### పదో తరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి..నిప్పు పెట్టి..

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూన్ 17:
ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లాలో దారుణ ఘటన జరిగింది. అమర్నాథ్ అనే పదో తరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు.చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అమర్నాత్ స్నేహితులు వెంకటేశ్వర్ రెడ్డి మరికొందరితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డారు.

ఘటనకు సంబంధించిన వివరాలు..
బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పలవారిపాలెంకు చెందిన ఉప్పల అమర్నాథ్ స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతడు రోజూ పొద్దున్నే రాజోలులో ట్యూషన్‌కు వెళుతున్నాడు. ఎప్పటిలాగే నిన్న 16వ తేదీ శుక్రవారం ఉదయం కూడా ట్యూషన్ కు వెళ్లాడు. మార్గం మధ్యలో



రెడ్లపాలెం వద్ద అమర్నాథ్ స్నేహితుడు వెంకటేశ్వర్ రెడ్డి.. మరికొంతమందితో కలిసి అతడిపై పెట్రోల్ పోసి నిప్పటించాడు.

కాపాడాలంటూ హాహా కారాలు..
మంటలు అంటుకున్న అమర్నాథ్..తనను కాపాడాలంటూ అరవడంతో స్థానికులు వచ్చి మంటలు ఆర్పివేశారు. అనంతరం బాలుడిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అమర్నాథ్ చనిపోయాడు. అయితే తనపై స్నేహితుడు వెంకటేశ్వర్ రెడ్డి, మరికొందరు పెట్రోల్ పోసి నిప్పంటించారని చనిపోయేముందు పోలీసులకు అమర్నాథ్ వాంగ్మూలం ఇచ్చాడు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.

ఎందుకు నిప్పటించాడు.. అమర్నాథ్ సోదరిని వెంకటేశ్వరరెడ్డి అనే బాలుడు వేధిస్తున్నాడని మృతుడి తాత రెడ్డయ్య తెలిపారు. దీనిపై అమర్నాథ్ నిలదీయడంతోనే వెంకటేశ్వర్ రెడ్డి కక్ష పెంచుకుని ఈ దారుణానికి పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. అమర్నాథ్ పై వెంకటేశ్వర్ రెడ్డి గతంలోనూ దాడి చేశాడని తెలిపారు. దీనిపై తాము వెంకట్‌రెడ్డిని మందలించామని...వెంకటేశ్వరెడ్డి తల్లిదండ్రులకు కూడా చెప్పామన్నారు. దీనిపై మరింత కక్షపెంచుకుని మళ్లీ అమర్నాథ్ పై వెంకటేశ్వర్ రెడ్డి దాడి చేసినట్లు వివరించారు.

## కోట్లు పెట్టినా దొరకదు ఇలాంటి ప్రేమ.. ఉరుక్కుంటూ వచ్చి హగ్ చేసుకున్న చింపాంజి పిల్ల..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17: ప్రేమ.. అమ్మాయి, అబ్బాయి మధ్య చిగురించేది మాత్రమే ప్రేమ కాదు. తల్లి-బిడ్డల మధ్య ప్రేమ, తండ్రి-బిడ్డల ప్రేమ, సోదరసోదరిల మధ్య ప్రేమ, చెప్పుకుంటూ పోతే పెద్ద లీస్టే ఉంటుంది. ఇక మనిషి, జంతువుల మధ్య కూడా అంతకుమించిన ప్రేమ ఉంటుంది. అది ఎంత అందంగా ఉంటుందంటే.. కొన్ని కోట్లు పెట్టినా.. అలాంటి బంధం, సాన్నిహిత్యం, ప్రేమ, ఆప్యాయత లభించదంటే అతిశయోక్తి కాదు.తాజాగా ఓ వ్యక్తి, చింపాంజి పిల్లకు సంబంధించిన బ్యూటీఫుల్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో తను సంరక్షించిన ఓ చింపాంజిని చాలా కాలం తరువాత వ్యక్తి కలుస్తాడు. అతన్ని దూరం నుంచే గమనించిన చింపాంజి పిల్ల.. ఎంతో ప్రేమతో, అప్యాయతతో చెంగు చెంగున ఎగురుతూ, అరుస్తూ పరుగెత్తుకుంటూ వచ్చింది. మరోవైపు అతను సైతం ప్రేమగా తన చేతులు చాపి.. దానిని



హత్తుకునేందుకు మోకాళ్లపై కూర్చుని పిలిచాడు. చింపాంజి పిల్ల అతని దగ్గరకు రాగానే.. వెంటనే తన రెండు చేతులుతో గట్టిగా కౌగిలించుకుంది. ఆ వ్యక్తి కూడా చింపాంజికి హత్తకుని, ముద్దు పెట్టుకుంటూ.. కన్నీటిపర్యంతం అయ్యాడు.

## ఇద్దరు ప్రపంచ కుబేరులు..
# పారిస్‌లో లంచ్ మీట్..!

**ఫ్రాన్స్‌లో వివా టెక్నాలజీ సదస్సుకు హాజరైన బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఎలాన్ మస్క్**

**పలువురు కుటుంబ సభ్యులతో కలిసి లంచ్**

**అత్యంత ధనవంతుల జాబితాలో తొలి రెండు స్థానాల్లో ఉన్న మస్క్, ఆర్నాల్ట్**



ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూన్ 17: వారిద్దరూ అపర కుబేరులు.. ప్రపంచంలోనే అత్యంత ధనవంతులు. 'నంబర్ వన్' స్థానం వారిద్దరి మధ్య దోబూచులాడుతుంటుంది. ఇద్దరి సంపదలో స్వల్ప తేడా.. భారీ పోటీ.. వారిద్దరూ ఎవరంటే ఫ్రెంచి వ్యాపారవేత్త, ఎల్‌వీఎంహెచ్ చైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్ట్, టెస్లా అధినేత ఎలన్ మస్క్.. ఇప్పుడు వీరిద్దరూ ఒక్కచోట కలిశారు. తమ కుటుంబ సభ్యులతో పాటు ఫ్రాన్స్ లోని పారిస్ లో మీట్ అయ్యారు. ఇప్పుడీ వార్త ప్రపంచ వ్యాపార వర్గాల్లో ఓ సంచలనం. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి.

ఫ్రాన్స్‌లోని పెయిర్స్‌లో జరుగుతున్న వివా టెక్నాలజీ సదస్సు 7వ ఎడిషన్‌కు ఆర్నాల్ట్, మస్క్ హాజరయ్యారు. ఈ సందర?్భంగా వీరు శుక్రవారం లంచ్ కోసం కలుసుకున్నారు. తల్లి మేయే మస్క్‌తో కలిసి మస్క్ హాజరు కాగా.. బెర్నార్డ్ ఆర్నాల్ట్ అతని ఇద్దరు కుమారులు ఆంటోయిన్, అలెగ్జాండ్రే ఆర్నాల్ట్‌తో వచ్చారు. మరోవైపు "కలిసి పని చేద్దాం!.. ఫ్రాన్స్ ను ఎంచుకోండి" అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కోరారు. మస్క్‌తో కలిసి ఉన్న ఫోటోను ఆయన ట్వీట్ చేశారు.

ఫోర్బ్స్ అంచనా ప్రకారం.. ఎలన్ మస్క్ ఆస్తుల విలువ 236.9 బిలియన్ డాలర్లు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా నంబర్ వన్ స్థానాన్ని ఇటీవల తిరిగి దక్కించుకున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ కుటుంబం సంపద 233.4 బిలియన్ డాలర్లు. మొన్నటిదాకా తొలి స్థానంలో ఉన్న ఆర్నాల్ట్.. తన కంపెనీ షేర్లు పడిపోవడంతో రెండో స్థానంలోకి పడిపోయారు.

## బుల్డోజర్‌తో ... మాఫియా లీడర్ నివాసం నేలమట్టం..

ఇయ్యాల్టి న్యూస్, యూపీ, జూన్ 17: మాఫియాపై ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మళ్లీ కొరడా ఝుళిపించింది. మాపియా నేత వినోద్ ఉపాధ్యాయ్ నివాసం వద్ద గోరఖ్‌పూర్ జిల్లా యంత్రాంగం ఇయ్యాల ఆక్రమణల కూల్చివేత డ్రైవ్ చేపట్టింది. మాఫియా వినోద్ ప్రస్తుతం పరారీలో ఉండగా, ఆయనపై ప్రభుత్వం రూ.50,000 బహుమతి కూడా ప్రకటించింది.



వినోద్ నేరచరిత్రపై సిటీ ఎస్పీ క్రిష్ణన్ బిష్ణోయ్ మీడియాతో మాట్లాడుతూ, వినోద్ ఉపాధ్యాయ్‌పై నాలుగు హత్య కేసులతో సహా 32 కేసులు నమోదై ఉన్నాయని, ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతో పాటు తన నివాసానికి ఆనుకున్న ప్లాట్‌ను కూడా అతను ఆక్రమించుకున్నాడని తెలిపారు. కోట్లాది రూపాయలతో బిల్డింగ్ కట్టాడని, ఆక్రమిత ప్రభుత్వ భూమిని గోరఖ్‌పూర్ డవలప్ అథారిటీ గుర్తించి కూల్చివేతలు చేపట్టినట్టు చెప్పారు. ఉపాధ్యాయ్ కోసం గాలింపు చర్యలు జరుపుతున్నాయని, అతని అరెస్టు కోసం ప్రకటించిన రివార్డును కూడా పెంచనున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం చేపట్టిన ఆక్రమణల కూల్చివేతల్లో భాగంగా మాఫియా వినోద్ ఉపాధ్యాయ నివాసాన్ని సిబ్బంది సుత్తులతో పగులగొట్టారు. ప్రహారీగోడలను బుల్డోజర్‌తో నేలమట్టం చేశారు.

## బిపర్‌జోయ్ తుపాన్.. కోలుకుంటున్న గుజరాత్‌లోని కచ్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూన్ 17: బిపర్‌జోయ్ తుపాను సృష్టించిన సమస్యల నుంచి గుజరాత్‌లోని కచ్ జిల్లా కోలుకుంటోంది. శనివారం ఉదయం ఈ ప్రాంతంలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు తమ కార్యక్రమాలను పునఃప్రారంభించాయి. వందలాది గ్రామాలు, చాలా పట్టణాల్లో విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలను ముమ్మరం చేశారు. ఈ తుపాను జఖావూ పోర్టు సమీపంలో గురువారం సాయంత్రం తీవ్ర తుపానుగా తీరాన్ని దాటింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారింది.



ఉత్తర గుజరాత్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వరద ప్రభావిత జఖావూ, మండ్వి ప్రాంతాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటిస్తారు. సహాయక, పునరుద్ధరణ చర్యలపై భుజ్‌లో అధికారులతో సమీక్ష జరుపుతారు. ప్రస్తుతం కచ్‌లో వర్షాలు కురవడం లేదు. గాలి వేగం కూడా తగ్గింది. రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగించారు. కచ్, దేవభూమి ద్వారక, జామ్ నగర్, మోర్బి, జునాగఢ్, గిర్ సోమనాథ్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాల్లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు 1,127 బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. లోతట్టు ప్రాంతాల నుంచి లక్షమందికి పైగా ప్రజలను బిపర్‌జోయ్ తుపాను నుంచి కాపాడటం కోసం సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు వెల్లడించింది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ శనివారం 17, జూన్ 2023


తాజా ఫొటోలతో పోరగాళ్ల మనసులో...

## ప్రేమ బాణాలు గుచ్చేస్తున్న అదితి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** 'సమ్మోహనం' చిత్రంతో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది అదితి రావ్ హైదరీ. మొదటి చిత్రంతోనే అందం అభినయంతో విమర్శకుల ప్రశంసలు పొందింది.

ఆ తర్వాత నాని 'వి' చిత్రంలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఇటీవల మహా సముద్రం, హే సినామిక చిత్రాల్లో నటించింది. ఈ భామ తాజా ఫొటోస్ సోషల్ మీడియాలో ఎట్రాక్టీవ్‌గా ఉన్నాయి.





పాల సంద్రంలో తామర పువ్వు..

## అనన్య హొయలు మాములుగా లేవుగా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17: అనన్య నాగళ్ల, రవి మహాదాస్యం జంటగా ప్రస్తుతం ఓ చిత్రంలో నటిస్తున్నారు. రాజా రామ్మోహన్ చల్లా ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా. వెన్నపూస రమణారెడ్డి నిర్మాత గా ఉన్నారు. శ్రీకాకుళం యాస లో ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే ఆమె తాజాగా నెట్టింట్ల పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి.

చూసి ముర్వాలె.....



అందంతో దిమాక్ కరాబ్ చేస్తున్న

## బలగం బ్యూటీ..

కావ్యా ఇంకేమైనా ఉందా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17: చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినిమాల్లోకి వచ్చింది హీరోయిన్ కావ్య కల్యాణ్. గంగోత్రి, ఠాగూర్, బన్నీ వంటి హిట్టు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా చేసింది కావ్య నటించారు. 'ఉస్తాద్' సినిమాతో హీరోయిన్‌గా మారి మసూద, బలగం వంటి బ్లాక్ బాస్టర్ సినిమాల్లో మెయిన్ రోల్స్ చేశారు. కాగా బలగం సినిమాతో కావ్యకు మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ తాజా ఫోటోలతో హాల్ చల్ చేస్తోంది..



మొన్న రకుల్, ఇయ్యాల ప్రగ్యా..

## గడ్డకట్టిన నీటిలో ఈ బికినీ స్నానాలు.. ఎందుకంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** మొన్నటి మొన్న అందాల తార రకుల్ ప్రీత్ సింగ్ గడ్డ కట్టే నీటిలో స్నానం చేసి అందరి దృష్టిని ఆకర్షించిన విషయం తెలిసిందే. గడ్డ కట్టే నీటిలో అది కూడా బికినీలో నీట మునిగిన ఈ చిన్నది నెట్టింట తెగ హల్చల్ చేసింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో ఇది ఏంటా అని నెటిజన్లు తెగ సెర్చ్ చేశారు. దీనిని క్రియో థెరపీగా పిలుస్తారు. ఈ థెరపీ ద్వారా శరీరంలో కణజాల గాయలకు చికిత్స చేస్తారు. కణజాలల గాయలను తగ్గించుకోవడానికి ఈ థెరపినీ సెలబ్రిటీలు ఉపయోగిస్తుంటారు. గాయాలు మానిన తర్వాత వచ్చే నొప్పులు, అల్జీమర్స్‌తో పాటు కొన్ని స్కిన్ రిలేటెడ్ వ్యాధులు కూడా తగ్గుతాయి.

ఇదిలా ఉంటే రకుల్ మొదలు పెట్టిన ఈ ట్రెండ్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. తాజాగా మరో అందాల తార ప్రగ్యాజైస్వాల్ కూడా క్రియో థెరపినీ ఫాలో అయ్యింది. గడ్డ కట్టే నీటిలో స్నానం చేసింది. ఓవైపు మంచు గడ్డ కట్టిన చలి, మరోవైపు బికినీలో సెగలు పుట్టించింది బ్యూటీ. దీనికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేసిన ఈ అందాల తార ఫైర్ అండ్ ఐస్ అనే క్యాప్షన్‌ను రాసుకొచ్చింది. ఈ థెరపీలో భాగంగా ప్రగ్యా 80C ఉష్ణోగ్రత తర్వాత వెంటనే -15జ చల్లటి నీటిలో మునకేసింది.

తారక్, హృతిక్ రోషన్ మూవీ...

## ఛాన్స్ అందుకున్న క్రేజీ బ్యూటీ..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17: ఆర్ఆర్ఆర్ సినిమాతో సత్తా చాటిన ఎన్టీఆర్ పేరు ఇప్పుడు ప్రపంచమంతా మారుమ్రోగుతోంది. కొమురం భీమ్ గా తారక్ నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. అద్భుతమైన హావభావాలతో నటుడిగా తానేంటో మరోసారి నిరూపించారు యంగ్ టైగర్. ఇక ఇప్పుడు కొరటాల శివ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు తారక్. ఈ సినిమాకు దేవర అనే టైటిల్ ను ఖరారు చేశారు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో బాలీవుడ్ అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అతిలోక సుందరి కూతురు జాన్వీ కపూర్ ఈ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొదలైంది. శరవేగంగా జరుగుతోన్న ఈ సినిమా షూటింగ్ లో తారక్ తోపాటు జాన్వీ కపూర్ కూడా పాల్గొంటున్నారు.

ఇక ఈ సినిమా తర్వాత తారక్ బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి సినిమా చేయనున్నారు తారక్. హృతిక్ రోషన్ నటించిన వార్ సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటించనున్నారన్నదని పై ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్ గా కియారా అద్వానీ పేరు వినిపిస్తోంది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.

మహేష్ బాబు నటించిన భరత్ అనే నేను సినిమాతో పాటు రామ్ చరణ్ వినయ విధేయ రామ సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు మరోసారి రామ్ చరణ్ తో కలిసి శంకర్ దర్శకత్వం వహిస్తున్న గేమ్ చెంజర్ అనే సినిమాలో నటిస్తుంది. ఇక ఇప్పుడు వార్ 2లో ఈ వయ్యారి భామ ఛాన్స్ అందుకుందని తెలుస్తోంది. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

## దేశ ప్రజలకు ఆదిపురుష్ టీం సారీ చెప్పాలి : శివసేన ఎంపీ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** ఆదిపురుష్ చిత్రంపై శివసేన (యూబీటీ)ఎంపీ ప్రియాంక చతుర్వేది తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నిన్న 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించిన ఈ చిత్రంలో అమర్యాదకరమైన సంభాషణలు ఉపయోగించారని ఎంపీ ఆరోపించారు. ఇందుకు గానూ దేశ ప్రజలకు చిత్రబృందం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

ఆదిపురుష్ చిత్రంలో అమర్యాదకరమైన సంభాషణలు ఉపయోగించారు. ముఖ్యంగా హనుమంతుడి డైలాగ్స్ విషయంలో డైలాగ్ రైటర్ ముంతాషిర్ శుక్లా, చిత్ర దర్శకుడు ఓంరౌత్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

వినోదం పేరుతో మనం పూజించే దేవుళ్లకు భాషను ఆపాదించడం ప్రతి భారతీయుడి మనోభావాలను దెబ్బతీసేలా ఉంది. మర్యాద పురుషోత్తముడైన రాముడిపై సినిమా తీసి.. బాక్సాఫీస్ వద్ద విజయం కోసం మర్యాదకు సంబంధించిన అన్ని హద్దులు దాటడం ఆమోదయోగ్యం కాదు' అని ఆమె పేర్కొన్నారు.



దేవుడా.. రాజు గారి గది మూవీ బ్యూటీ...

## ఈ రేంజ్‌లో రెచ్చిపోయిందేంటి !!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** ఓంకార్ తెలుగు ప్రేక్షకులకు ఈ పేరు పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. టెలివిజన్ షోస్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఓంకార్. ఆయన హొస్ట్ గా ఎన్నో షోలను నిర్వహించి ప్రేక్షకులను మెప్పించారు. యాంకర్ గా రాణిస్తూనే దర్శకుడిగానూ తన ప్రతిభ చాటుకున్నారు ఓంకార్. ఆయన దర్శకత్వం వహించిన సినిమా రాజుగారి గది. ఓంకార్ తమ్ముడు అశ్విన్ హీరోగా నటించిన ఈ సినిమా హారర్ కామెడి నేపథ్యంలో తెరకెక్కింది. 2015లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమా ధనరాజ్, షకలక శంకర్ చేసిన కామెడీ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. అలాగే ఈ సినిమా హీరోయిన్స్‌గా ధన్య బాలకృష్ణ నటించింది. ఆమెతో పాటు మరో బ్యూటీ కూడా ఈ సినిమాలో అలరించింది.

ఆమె పేరు ఈశాన్య మహేశ్వరి ఈ అమ్మడు రాజుగారి గది సినిమాతో నటిగా పరిచయం అయ్యింది. ముంబైకు చెందిన ఈ చిన్నది మోడలింగ్ చేసి ఆపై హీరోయిన్ గా అడుగు పెట్టింది. ఆ తర్వాత నమస్తే నమస్తే సినిమాలో చేసింది.. రాజుగారి గది సినిమా హిట్ అయినప్పటికీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో తెలుగులో అవకాశాలు రాలేదు. దాంతో హిందీలో పలు సినిమాలు చేసింది

తర్వాత సినిమాలకు దూరం అయ్యింది. కానీ సోషల్ మీడియా ద్వారా మాత్రం అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

ఈశాన్య మహేశ్వరి ఇప్పుడు ఎలా ఉందో తెలుసుకోవడాని నెటిజన్స్ ఆసక్తి చూపుతున్నారు. ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

## క్రేజీ స్టిల్స్‌తో అమ్మాయిల మనసులు దోచేస్తున్న డీజే టిల్లు..

వైరల్ అవుతున్న సిద్దు జొన్నలగడ్డ ఫోటోస్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** రీసెంట్‌గా యూత్ లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న హీరో



సిద్దు జొన్నలగడ్డ. అయితే ఈ యంగ్ హీరో ఇండస్ట్రీలో చాలా కాలంగానే ఉన్న హీరోగా మాత్రం మంచి గుర్తింపు తెచ్చుకోలేక పోయాడు.. డిజే టిల్లు సినిమాతో మాత్రం హీరోగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు సిద్దు.

## క్లైమాక్స్‌లోకి మెగాస్టార్ 'భోళా శంకర్' షూటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** మెగాస్టార్ చిరంజీవి జోరుమీదున్నారు. అదే జోరును కొనసాగిస్తూ 'భోళా శంకర్'తో మరో హిట్ అందుకోవాలని ఆశిస్తున్నారు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తమిళంలో హిట్ అయిన 'వేదాలమ్'కి రీమేక్. ఇందులో చిరు సరసన తమన్నా హీరోయిన్ గా నటిస్తుండగా, కీర్తి సురేశ్ మెగాస్టార్ చెల్లెలి పాత్ర పోషిస్తోంది. సుశాంత్, మురళి శర్మ, రవి శంకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ సన్నివేశాలను మెహర్ రమేశ్ చిత్రీకరిస్తున్నారు. హైదరాబాద్ మూసాపేట ప్రాంతంలో వేసిన సెట్ లో కొన్ని రోజులుగా పతాక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ షూటింగ్ రాత్రి పూట చేస్తున్నట్టు సమాచారం. చిరంజీవితో పాటు కీర్తి సురేష్, సుశాంత్, మురళీ శర్మ, రవి శంకర్ తదితరులు షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఆగస్టు 11న సినిమా విడుదల అవుతుందని సిన్మా టీం ప్రకటించింది.



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838